నవతెలంగాణ
మహబూబ్‌నగర్
బుధవారం | జనవరి 09, 2024 | www.navatelangana.com

అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

- దుందిబి వాగు నుంచి ఇసుక తరలింపు

నవతెలంగాణ- మిడ్జిల్

అధికారుల నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని దుందిబి వాగు నుండి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నారని సమాచార రావడంతో వెంటనే పోలీసుల సమాచార అవడంతో ఇసుక ట్రాక్టర్ పట్టుకొని పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. దుందిబి వాగు నుండి అనుమతి లేకుండా ఇసుకను తలిస్తే చట్టం తన పని చేసుకోపోతుందని తెలిపారు.

ఆన్‌లైన్‌ల్లో అధికారులు బిజీ..బిజీ..

నవతెలంగాణ- బాలానగర్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్లో చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. గత రెండు రోజుల నుంచి అధికారులు ఫిర్యాదు దారులు ఇచ్చిన దరఖాస్తులన్నీ ఆన్లైన్లో నిక్షిప్తం చేయటంతో అధికారులు బిజీ బిజీ ఉన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల అభివృద్ధి కార్యాలయంలో గిరిజన గురుకుల పాఠశాలలో ఆన్‌లైన్లో ఎక్కించడానికి సిబ్బంది బిజీ.. బిజీ ఉన్నారు. ఉన్న సిబ్బంది తోనే దరఖాస్తులన్నీ ఆన్‌లైన్లో ఎక్కిస్తున్నట్లు మండల రెవెన్యూ అధికారి గిర్ధవర్ వెంకటరెడ్డి పర్యవేక్షిస్తున్నారు.



ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త ఆందోళనలు

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ సాగర్



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రైతు సంఘం ఏఐకేఎస్ వనపర్తి జిల్లా ముఖ్య కార్యకర్తలు సమావేశం సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ అధ్యక్షతన జరిగింది . ఈ సందర్భంగా లిరైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ సాగర్ మాట్లాడుతూలి జనవరి 10 నుండి 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా కరపత్రాల ద్వారా విస్తృతంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించాలన్నారు. జనవరి 19వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో కార్మిక- కర్షక ఐక్యతా సదస్సులు నిర్వహించాలని తెలిపారు. జనవరి 26వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్, వాహనాల ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించింది. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడలుగా తీసుకువచ్చిందని అన్నారు. వీటివల్ల కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. యాజమాన్యాలకు ఉపయోగపడుతుందన్నారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి నిధులలో కోత పెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, వాటిని నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఖాళీ పోస్టులను కూడా భర్తీ చేయలేదని పైగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఉన్న ఉపాధి అవకాశాలు కూడా కోల్పోయారన్నారు. అందుకని కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, కార్పొరేట్లని తరిమికొట్టాలని ,దేశాన్ని రక్షించాలనే నినాదంతో జరుగు ఈ ఆందోళనలో అన్ని కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, మహిళా, విద్యార్థి లోకమంతా కూడా భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం గ్రామంలో రైతు కూలీల దగ్గర రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వాలు నమోదు చేయడం జరిగింది. ఈ లికార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ సాగర్, రాష్ట్ర నాయకులు ఎండీ జబ్బర్, జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, రైతు సంఘం సీనియర్ నాయకులు నాగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎం కృష్ణయ్య భాస్కర్ , కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్. నాయకులు వెంకటయ్య, తిరుపతయ్య, బాలస్వామి, సిఐటియు నాయకులు జి వెంకటయ్య,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం వెంకటయ్య, నిరంజన్, డివైఎఫ్ఐ నాయకులు ఆంజనేయులు, కాజా,భాస్కర్ గౌడ్, మల్లేష్‌లి తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో పొట్టల బుడ్డమ్మ(50) అనారోగ్యంతో మరణించారు. ఆమె మృతికి పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, ఉపసర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నారాయణ గౌడ్, బాల చెన్నయ్య, సత్తయ్య, విలేజ్ సెక్రటరీ రవి నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తెరవక ముందే మధ్యాహ్న భోజనం రెడీ



బాలానగర్ : ఉదయం 9 గంటలకు పాఠశాల తెరవక ముందే విద్యార్థిని విద్యార్థుల కోసం అక్షయపాత్ర ఉదయం 9 గంటలకే మధ్యాహ్న భోజనం గేటు ముందర పెట్టి వెళ్లిపోయిన సంఘటన మంగళవారం బాలానగర్ మండల పరిధిలోని ఊడిత్యాల గ్రామంలో కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగింది. అదేవిధంగా గేటు ముందు పండ్లు మధ్యాహ్న భోజనం పెట్టి వెళ్లిపోయారు. అప్పుడప్పుడే విద్యార్థులు పాఠశాలకు రావడంతో ఇదేమిటని నవ తెలంగాణ విద్యార్థులను ప్రశ్నించగా మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం నుండి ఈ భోజనం వచ్చిందని విద్యార్థులు తెలిపారు. 9 గంటల 20 నిమిషాల వరకు ఏ ఉపాధ్యాయులు కూడా పాఠశాలకు రాలేదు గేటు తెరవలేదన్నారు. ఏ రాత్రి వండిన అన్నం 9 గంటలకే పాఠశాలకు వచ్చిందన్నారు. అక్షయపాత్ర పనితీరు ఇలా ఉందని వారన్నారు.

గ్రామాలాభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దాం: ఎమ్మెల్యే

మహమ్మదాబాద్ : గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పని చేద్దామని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గువ్వని కుంట తండా, ఎలికి చెరువు తండాలో నూతన గ్రామపంచాయతీ భవనాలకు భూమి పూజ చేశారు.అనంతరం మొకర్లబాద్, ముందలితాండ, చిన్నయ్యపల్లి గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ఇటీవల ప్రజా పాలనలో ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి కుటుంబానికి అందే విధంగా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో శంకర్ నాయక్ ,మాజీ పిఎస్ఎసి చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే ఎమ్ నారాయణ, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాచారం రాఘవేందర్ రెడ్డి,సర్పంచ్ శాలి బాయి, గిర్ధర్ రెడ్డి,బాలముకుందం,విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిగురిస్తున్న ఆశలు

- ప్రజాపాలనలో వెల్లువెత్తిన దరఖాస్తులు
- వలసలు పోయిన వారుసైతం గ్రామాలకు ఆశాజీవులు
- గృహలక్ష్మికే రెండు లక్షల ఇళ్లను కోరిన లబ్దిదారులు
- ఇంకా దరఖాస్తులు చేయని వారు అనేకం
- కార్యాలయాల చుట్టూ...తిరిగుతున్న జనం



(ఫైల్‌ఫోటో)

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో గడువు ఈనెల ఆరుతోముగిసింది.అంచనాలకు మించిదరఖాస్తు లొచ్చాయి.సమయం మిగిసినా... ఇంకా కొంతమంది లబ్ది దారులు కాగితాలు తీసుకోని కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఒకవైపు ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగు తుంటే మరోవైపు లబ్దిదారుల నుంచి అధికారులు దర ఖాస్తులను తీసుకుంటేనే ఉన్నారు. ఉమ్మడి పాల మూరులో గృహలక్ష్మి కింద ఎన్నికలకు ముందే లబ్ది దారులను గుర్తించారు. లిస్టులను తయారు చేశారు. మహబూ బ్‌నగర్ జిల్లాలో గత ప్రభుత్వం గృహలక్ష్మి కింద 8600 మందిని ఎంపిక చేశారు. 2023లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో గృహ లక్ష్మి కింద ఎంపిక చేసిన లిస్టులను



(ఫైల్‌ఫోటో)

రద్దు చేశారు. ఇప్పుడు ఆరుగ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ అభయ హస్తం కింద మహ బూబ్‌నగర్‌లో 63,441 మంది దరఖాస్తు చేసుకున్నారు. వనపర్తిలో గృహలక్ష్మి కింద 6190 లబ్దిదారులను ఎంపిక చేస్తే.. .ఇందిరమ్మ అభయ హస్తం కింద 33,309 దరఖాస్తులొచ్చాయి. నాగర్‌కర్నూల్‌లో గృహలక్ష్మి కింద 9650ని ఎంపిక చేస్తే... అభయ హస్తం కింద 50252 దరఖాస్తులొచ్చాయి. నారాయణపేటలో గృహలక్ష్మి కింద 7200 ల మందిని ఎంపిక చేస్తే... అభయ హస్తం కింద 40581 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇక గద్వాల జిల్లాలో గృహలక్ష్మి కింద 6200 మందిని ఎంపిక చేస్తే... తాజాగా అభయ హస్తం కింద 27165 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ అభయ హస్తంతో పాటు మిగితా గ్యారంటీలకోసం దరఖాస్తులు ఇంకా పెరిగే అవకాశాలున్నాయి.

బీఆర్ఎస్ పాలనలో ఏపథకం అమలు కావాలన్నా రాజకీయాలు చేసేవారు. బీఆర్ఎస్ వారికే పథకాలు అందేలా లబ్దిదారుల ఎంపిక ఉండేది. ముఖ్యంగా దళిత బంధు, బీసీ బంధు వంటి వాటి విషయంలో ఇలాగే జరిగింది. పక్షపాత ధోరణి ప్రదర్శించడం వల్లనే నిజమైన లబ్దిదారులకు పథకాలు అందలేదు. ఇప్పటికైనా పారదర్శకంగా పథకాలు అందుతాయో లేదో చూడాలి. ఆరుగ్యారంటీలలో ఇందిరమ్మ అభయహస్తం, గ్యాస్, గృహజ్యోతి, ఫించను, వంటి పథకాల కోసం దరఖాస్తులు లక్షల్లోచ్చాయి. పారదర్శకంగా ఎంపిక చేస్తే... నిజమైన లబ్దిదారులకు న్యాయం జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 45 లక్షల జనాభా 18 లక్షల కుటుంబాలున్నాయి. 12.50 లక్షల రేషన్ కార్డులున్నాయి. సుమారు 5 లక్షల మందికి సొంతింటి కల నెరవేరాల్సి ఉంది.పాలకుల చిత్త శుద్ధి మీద ఆధార పడిఉంది.

ప్రజాపాలనలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. బతుకుదెరువు కోసం హైదరాబాద్ వంటి పట్టణాలకు వలసలు పోయిన వారు సైతం గ్రామాలకు వచ్చి ఆరుగ్యారం టీలకోసం దరఖాస్తులు చేసుకున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, ఫించన్లు, గృహజ్యోతి,గ్యాస్ వంటి వాటికోసం అత్యధికులు.ఇచ్చిన సమయం సరిపోలేదని, మరి కొన్ని రోజులు గడువు పెంచాలని పలు పార్టీల నాయకులు కోరుతున్నారు. ఆధార్‌కార్డు, భూ రికార్డులు సరిగ్గా లేని వారు ఇంకా దరఖాస్తులు చేసుకోలేదు.లబ్ధిదారులు ఇచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి సహాయం అందించాలని వారు కోరారు.



(ఫైల్‌ఫోటో)

ఆక్రమించిన ప్రభుత్వ భూములపై ఎంక్వైరీ చేయాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గత ప్రభుత్వంలో పాలకులు ఆక్రమించిన ప్రభుత్వ భూములపై విచారణ చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. మంగళవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సచివాలయంలో లో కలిసి జిల్లా లో గల భూ సమస్యలపైన మరియు కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయిన విషయం పై రెవెన్యూ మంత్రి తో చర్చించారు. ప్రభుత్వ భూములను అప్పనంగా నాడు అధికారంలో ఉన్న నాయకులు అందరూ కలిసి మూకుమ్మడిగా దోచుకున్నారని, వాటిని తిరిగి ప్రభుత్వం వెనక్కి తీసుకొనేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లారు. ఎక్కడ ప్రభుత్వ భూములు కన్పించిన వాటిని కబ్జా చేయడం జరిగింది అని మహబూబ్ నగర్ లో ప్రభుత్వ భూమి అనేది కనిపించే పరిస్థితి నేడు లేకుండా చేసారని ఆయన మంత్రిగారికి తెలిపారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం పై ఎంక్వైరీ చేయించి, పకడ్బందీగా తగురీతిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారినుంచి భూములు రికవరీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, వారి పైన తప్పకుండా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన మంత్రి గారికి తెలిపారు. అనంతరం మంత్రి గారు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో ఎంక్వైరీ చేయించి ప్రభుత్వ భూములను రికవరీ అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



100 రోజుల తర్వాత పోరాటం

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో 35 లక్షల ఎకరాలకు త్రాగునీరు అందించే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 90 శాతం పూర్తయిందని తిరిగి టెండర్ పిలువ వద్దని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేక రులతో మాట్లాడుతూ కెసిఆర్ పాలనలోని పాల మూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90% పూర్తయ్యాయని తెలిపారు. కేవలం 10 శాతం పనులు పూర్తి చేస్తే ఉమ్మడి జిల్లా తో పాటు రంగారెడ్డి జిల్లా కూడ భూమి సాగులోకి వచ్చి సస్యశ్యామలమవుతుందని తెలిపారు. ఈ జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు తిరిగి



టెండర్ పిలవాలి అనుకుంటున్నాడు అసెంబ్లీలో చర్చ చేయాలని ఆమె డిమాండ్ చేసింది. మేం ప్రారంభించి పూర్తి కావడానికి సిద్ధంగా ఉన్న అభివృద్ధి పనులను మాపై కోపంతో ఆపొద్దని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక వాగ్దానాలు చేసిందని వాటి నెరవేర్చేందుకు 100 రోజుల సమయం ఇస్తున్నామని కార్యకర్తలంతా సిద్ధం కావాలని పోరాటం తప్పదని హెచ్చరించారు. మహబూబ్ నగర్ పార్లమెంటు కు కెసిఆర్ ప్రాతినిధ్యం వహిస్తూ తెలంగాణ సాధించిన విషయం ఆమె గుర్తు చేశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పది సంవత్సరాలుగా ఎంతో కష్టపడి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు తీసుకువచ్చానని నాపై కోపంతో పనులు ఆపొద్దని ఆయన ప్రభుత్వాన్ని కోరారు . . మహబూబ్నగర్ మున్సిపాలిటీలో కొంతమంది కౌన్సిలర్లు కొనుగోలు చేసి అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కృషి చేస్తున్నారని వారు అన్నారు. మొత్తం కౌన్సిల్ మీకే ఇస్తామని అభివృద్ధి చేస్తారా అంటూ ఆయన సవాలు విసిరారు.. ఇప్పటికే అనేక పనులు ఆగిపోయాయని ఎందుకు ఆపుతున్నారు ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్గౌడ్ గంజి ఎంకన్న మున్సిపల్ చైర్మన్ కోరమని నర్సింహులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేద ప్రజల అభివృద్ధే ప్రభుత్వాల లక్ష్యం : ఎంపీడీవో

నవతెలంగాణ - మిడ్జిల్

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుపేదలు, రైతులు ,మహిళలు, సాధికారిక సాధించడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని ప్రభుత్వాలు తీసు కొస్తున్న పథకాలు ప్రజలందరికీ అందే విధంగా అధికారులు కృషి చేయాలని ఎంపీడీవో సాయి లక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని వస్పుల్ ,కొత్తూర్ ,గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఆయా గ్రామాలలో నోడల్ అధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు సమా జంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు . ప్రభు త్వాలు తీసుకొస్తున్న పథకాలు ప్రజ లందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలి పారు. పేదలు, రైతులు, మహిళలు, యువజనులు సాధికారత సాధించిన నాడే భారత్ సాధికారతను సాధించినట్ల వుతుందని ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమన్నారు .వికసిత భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశం అర్హులైన పేద ప్రజల అందరిని ప్రభుత్వ పథకాల లబ్ధిదా రులుగా గుర్తించేలాగా చూడడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమన్నారు. వికసి భారత్ సంకల్ప యాత్ర పేదల ఆరోగ్యానికి సంజీవనిగా మారిందని ఆమె పేర్కొన్నారు. ఈ యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల కోసం కొత్తగా చాలామంది నిరుపేదలు ఉజ్వల యోజన లబ్ధి దారులు దరఖాస్తులు అందజేస్తున్నారని అర్హులైన వారందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు అది, కారులు అందజేస్తారని తెలిపారు. రాజకీయా లకతీతంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించే విధంగా మండల అధికారులు కృషి చేయాలని తెలిపారు. మోడీ కీ గ్యారెంటీ వాహనం దేశంలోని మారుమూల ప్రాంతాలను తిరుగుతూ గ్రామ గ్రామంలోని ప్రజల వద్దకు ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులను, గ్రామాలలోకి వస్తారని ఎవరు ఊహించలేదని వారు అన్నారు. దేశంలోనే కాక ప్రపంచంలోనే మోడీ గ్యారెంటీలపై చర్చ జరుగుతోందని వారు అన్నారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి, కొత్తూరు సర్పంచ్ రాధిక ప్రతాపరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు కావలి నరేందర్, ఉప సర్పంచ్ సత్యం , పంచాయతీ కార్యదర్శి లాలు, అగ్రికల్చర్ ఏఈఓ సాయి, ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్స్ ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీ సభ్యులు మండల శాఖ అధికారులు, నాయకులు శేఖర్ ,నవీన్, గణేష్ , గణపతి రెడ్డి పాల్గొన్నారు.



బ్రాడ్ గేట్లు ఏర్పాటు

- నవ తెలంగాణ వార్తకు స్పందన
- రహదారిపైచౌరస్తా వద్ద ఆగి వెళుతున్న వాహనాలు.

నవతెలంగాణ - బాలానగర్

జాతీయ రహదారిపై బ్రాడ్‌గేర్లు లేకపోవడంతో వాహనదారులు అతివేగంతో వెళ్లడంతో తరచూ ప్రమాదాలు జరుగేవి. గత శుక్రవారం అతివేగంగా వెళుతున్న డీసీఎం జాతీయ రహదారి బాలానగర్ బస్టాండు కూడలి వద్ద ప్రమాదం జరిగింది. నవతెలంగాణ లో పత్రికలో వార్త వచ్చింది. దీంతో అధికారులు స్పందించి మంగళవారం జాతీయ రహదారిపై బస్టాండ్ కూడలి వద్ద ఇరు ప్రక్కల పోలీసులు బ్రాకెట్లను ఏర్పాటు చేశారు. దీంతో వాహనాలు నెమ్మదిగా వెళుతున్నాయి ఇప్పటికైనా బాలానగర్ బస్టాండ్ కుడలి వద్ద రహదారిపై ఫ్లైఓవర్ ఏర్పాటు చేస్తే పూర్తిగా ప్రమాదాలు తగ్గి అవకాశం ఉంటుందని స్థానికులు తెలిపారు.

ప్రజా దర్బార్‌కు ప్రజాస్పందన

- జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్
- ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజరైన ప్రజలు
- ప్రజల సమస్యలను పరిష్కరించడమే ముఖ్య లక్ష్యం
- ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



నవతెలంగాణ- బాలానగర్

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జడ్చర్ల పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు హాజరై తమ ఫిర్యాదులను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. మంగళవారం నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. ప్రజలు మాకు ఇచ్చిన ఫిర్యాదులన్నీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని మంత్రి దామోదర్ రాజనర్సింహని అడగడం జరిగిందన్నారు...మంత్రి స్పందించి ఆ యొక్క సమస్యను తొందరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాలానగర్, రాజాపూర్ రంగారెడ్డి గూడ ,ముదిరెడ్డిపల్లి ఫ్లైఓవర్ ల గురించి అడగడం జరిగిందన్నారు. మీరు ఫ్లైఓవర్ల గురించి నాకు లెటర్ ఇవ్వండి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఫ్లైఓవర్ లు శాంక్షన్ అయ్యే విధంగా కృషి చేస్తానన్నారని తెలిపారు. అలాగే ప్రతి ఎమ్మెల్యేకు నియోజకవర్గ అభివృద్ధి కోసం పది కోట్ల రూపాయలు శాంక్షన్ చేస్తానని ముఖ్యమంత్రి మాకు తెలియజేశారన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
బుధవారం | జనవరి 10, 2024 | www.navatelangana.com

పంచాయతీ కార్మికులకు ..
ఉద్యోగ భద్రత కల్పించాలి

- జీ.పీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్



ఆత్మకూర్ : పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని మార్క్స్ భవన్ లో జరిగిన తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచా యతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) ఆధ్వర్యంలో రెండవ మహాసభ ఐఎఫ్టీయూ జిల్లా కోశాధికారి సి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు పార్టీ జిల్లా కార్యదర్శి నందిమల్ల ఎంపీటీసీ సీ. హనుమంతు హాజరై మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న దాదాపు 50వేల మందికి ఉద్యోగ భద్రత కల్పించి, వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను ,హక్కుల్ని కాపాడాలని కోరారు. గత ప్రభుత్వం మోసాలతో గ్రామపంచాయతీ కార్మికులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్నికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు నిరంతరం పోరాటాలే మార్గంగా ఎంచుకోని ఐ ఎఫ్ టీయూ పటిష్టం కోసం కార్మికులు పని చేయాలని సూచించారు. ఈ మహాసభ ని ఉద్దేశించి ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు సామేల్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్ర , జిల్లా మహా సభ విజయవంతం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. అనంతరం 13 మందితో నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా సురేష్, ఉపాధ్యక్షులుగా రామ చంద్రి, ప్రధాన కార్యదర్శిగా కురుమన్న, సహాయ కార్యదర్శిగా చెన్నప్ప, కోశాధికారిగా మల్లేష్, సభ్యులుగా నాగన్న, కురుమన్న, కథ లన్న, నరసింహ, అంజి, నరసింహ, వెంకటన్నలను ఎన్నుకున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ



వీపనగండ్ల : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం ,ఆశా కార్యకర్తలకు సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లోని ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం చేయాలని, నిర్లక్ష్యం చేసే అధికారులపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమవర్దన్, నాగరత్నమ్మ , పీహెచ్ఎం, డాక్టర్ శ్వేత , భాగ్యశ్రీ, రియా శ్రీ ,కరుణ , మంజుల , దయమని రాజు, ఎంఎల్హెచ్ట శ్రీను ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



వీపనగండ్ల : మండలంలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన మూలే కురుమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. జై భీమ్ స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కురుమయ్య భార్యకు రూ.15 వేల ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో రాముడు, సిద్ధిరవి, నాగ ముని , ధర్మేందర్, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ లేని షాపులకు జరిమానా

వనపర్తి రూరల్ : మున్సిపల్ అధికారులు మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో వివిధ షాపులను తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ట్రేడ్ లైసెన్స్ లేని షాపును గుర్తించి ఆ షాపు యజమానికి జరిమానా విధించారు. చెత్తను రోడ్డుపైన వేసినందుకుగాను షాప్ యజమానికి రూ.3వేల జరిమానా విధించడం జరిగిందని మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది , మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి : డీపీఓ



ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డులకు సంబం ధించిన ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను సోమవారం జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతిరోజు ఆన్లైన్ డేటా ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మండల తాసిల్దారు రాజు ,మున్సిపల్ సిబ్బంది సోహెల్, వివిద డేటా కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- ప్రొఫెసర్ డాక్టర్ జంగం విశ్వనాథం

మదనాపురం : విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రొఫెసర్ డాక్టర్ జంగం విశ్వనాథం అన్నారు. మంగళవారం మదనాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అడ్వకేట్ అశోక్ గౌడ్ సహకారంతో జన విజ్ఞాన వేదిక వనపర్తి జిల్లా వారి అధ్వర్యంలో సైన్స్ మ్యాజిక్ షోతో పాటు ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జంగం విశ్వనాథం,ఏఎస్పీ రామదాసు తేజావత్ హాజరై మాట్లాడారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రేరణ తరగతులు ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మురళి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్యపాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు మహేందర్ గౌడ్, దుప్పల్లి హెచ్ఎం ఆంజనేయులు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చలో పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి



మదనాపురం : ఈ నెల 12వ తేదీన నిర్వహించే చలో పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి కోరారు. కొత్తకోట మండలంలోని వివేకానంద జూనియర్ కళాశాలలో చలో పార్లమెంట్ మార్చ్ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందులో ఎస్ఎఫ్ఐతో పాటు మరో పదహారు సంఘాలు కలిసి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిదంగా తెలంగాణకు రావలసిన విభజన హామీలు, నవోదయ,సైనిక పాఠశాలలు, ఐఐటీలు, ఏకలవ్య మోడల్ స్కూల్స్, కేంద్రీయ విద్యాలయాలు, తెలంగాణ రాష్ట్రంలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీని అమలు చేయొద్దని చలో పార్లమెంట్ మార్చ్ చేయడం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ కొత్తకోట వివేకనంద నూతన కళాశాల కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు లక్ష్మణ్, రాధిక, మహేష్, అనురాధ, కమిటీ సభ్యులు జనార్ధన్, అంజి, నాగరాజు, మల్లేష్, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధి' నిరంతర ప్రక్రియ

- జెడ్పీ చైర్మన్ ఆర్. లోకనాథ్‌రెడ్డి
- ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- సమన్వయంతోనే అభివృద్ధి సాధన
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- జెడ్పీ హాల్లో సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ - వనపర్తి

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని వనపర్తి జెడ్పీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సమావేశానికి హాజరైన సభ్యులనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల కోరిక మేరకు ప్రజా సేవలో పలు అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాను ప్రగతి పథంలో నిలిపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయవలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ శాఖలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను అమలు చేసేందుకు కృషి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు భాషా, ప్రభాకర్ లతో అభివృద్ధి పనులపై చర్చించారు. జిల్లా లో వృద్యాప్య, వితంతు, దివ్యాంగులు, చేనేత, కల్లుగీతా, బీడీ కార్మికుల, ఒంటరి మహిళల, బోదకాల, డయాలసిస్ పింఛన్లు 75,410 మంది లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. జిల్లాలో 14 మండల మహిళా సమాఖ్య లు, 343 గ్రామ మహిళ సమాఖ్యలు, 7,335 మహిళా స్వయం సహాయక బృందాలు ఉన్నాయన్నారు. 85,949 స్త్రీ నిధి ద్వారా ఋణం మంజూరు చేసి మహిళాభివృద్ధికి కృషి చేశామని తెలిపారు.

విద్యా శాఖ పై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 708 పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. 369 ప్రాథమిక పాఠశాలల్లో 17,634 విద్యార్థులు, 136 ప్రాథమికొన్నత పాఠశాలలో 12,222 మంది విద్యార్థులు, 203 హైస్కూలులో 54225 మొత్తం 84,081 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. 1 నుంచి 10 తరగతి లోపు 518 పాఠశాలలో మధ్యాహ్న బోజనం పథకం అమలవుతుందని చెప్పారు. పదవ తరగతి పరీక్షల తేదిలు ఖారారయ్యాని చెప్పారు. జడ్పీ చైర్ పర్సన్ లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ సీసీ కెమెరా లను ఏర్పాటు చేసి నిఘా పెంచడం జరిగిందని తెలిపారు. మన ఊరు మన బడి పథకం కింద 183 పాఠశాలలు ఎంపిక చేసి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ పై చర్చిస్తూ వైద్య ,ఆరోగ్య శాఖపై మాట్లాడుతూ 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 104 ఆరోగ్య ఉప కేంద్రాలు, 4 సామాజిక ఆరోగ్య కేంద్రాలు 2 పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఒక జిల్లా ఆసుపత్రి, 2 బస్తీ దవాఖానలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయచందర్ కు ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా ఆయుస్మాన్ భారత్ పథకం పై అవగాహన కలిగించి ప్రజలకు ఆయుస్మాన్ భారత్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేయాలని చెప్పారు. విద్యుత్ శాఖ పై మాట్లాడుతూ వినియోగదారులకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేయాలని విద్యుత్ శాఖ ఈఈ కి వివరించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో 9వ విడత హరితహారం లో భాగంగా వనపర్తి జిల్లాకు 21.912 లక్షల మొక్కలు నాటే లక్ష్యంగా పెట్టుకుని 17.07 లక్షల మొక్కలు నాటడం జరిగిందని అటవీశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వాణీ తెలిపారు. పశు సంవర్థక శాఖ అధికారి మధుసూదన్ మాట్లాడుతూ 75 వేల గోజాతి పశువులు, 72 వేల గేదేజాతి, 9 లక్షల 76 వేల గొర్రెలు, 80 వేల మేకలు 20 వేల నాటు కోళ్ళు, 7 లక్షల 59 లక్షల ఫారం కోళ్ళు పసు సంపదగా ఉందని తెలిపారు. జడ్పీ చైర్ పర్సన్ లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పశు సంపదను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పశువులకు, మేకల, గొర్రెల కు సోకే వ్యాధులను సకాలంలో అరికట్టాలని తెలిపారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పై చర్చిస్తూ గిరిజనుల విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్ పర్సన్ లోక్ నాథ్ రెడ్డి చెప్పారు. రాజీవ్ విద్యా దివేన పథకం కింద 9వ, 10వ తరగతి విద్యార్థులకు వర్తింపజేయాలని చెప్పారు. పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందజేయాలని చెప్పారు. విదేశాలలో చదువుకునే గిరిజన విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్ సిస్ విద్యా నిధి పథకం ద్వారా ఉపకార వేతనాలు చెల్లించే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గిరిజనులకు ఉచిత విద్యుత్,



కులాంతర వివాహము, పోడు భూముల, ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ వంటి పథకాలలో భాగస్వాములను చేయడం జరుగుతుందని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డీటీడీఓ శ్రీనివాస్ తెలిపారు. రాజీవ్ భీమా లిఫ్ట్, మహాత్మాగాంధీ లిఫ్ట్, జూరాల ప్రాజెక్టు ఎడమ కాల్వల ద్వారా జిల్లాలో 436 చెరువులను నింపడం జరిగిందని నీటిపారుదల శాఖ ఎస్ఈ సత్యశీలారెడ్డి వివరించారు. వెనుక బడిన అభివృద్ధి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారి బీరం సుబ్బారెడ్డి తో చైర్మన్ మాట్లాడారు. ఆయా శాఖలలో ప్రగతిని సాధించాని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ , జడ్పీటీసీ లు రాజేంద్రప్రసాద్ యాదవ్, కృష్ణయ్య లక్ష్మీ, పద్మ, భార్గవి, మాధురి, సరోజ, సోమేశ్వరమ్మ, వెంకట్రామమ్మ, యంపీపీలు కృష్ణా నాయక్ ,గాయత్రీ పృథ్వీరాజ్, జే. పద్మావతి , కిచ్చారెడ్డి తదితరులు పాల్గొన్నారు.







కేంద్రప్రభుత్వ వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త ఆందోళనలు

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. సాగర్



వనపర్తి : కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. సాగర్ అన్నారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ అధ్యక్షతన జరిగింది . ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జనవరి 10 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా కరపత్రాల ద్వారా విస్తృతంగా ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించాలని సూచించారు. జనవరి 19వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో కార్మిక– కర్షక ఐక్యతా సదస్సులు నిర్వహిం చాల న్నారు. జనవరి 26వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్, వాహనాల ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడలుగా తీసుకువచ్చిందని అన్నారు. వీటితో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని,యాజమాన్యాలకు ఉపయోగ పడు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే ఒదుకు చూస్తున్నారని అన్నారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి నిధులలో కోత పెట్టిందని వాపోయారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా.. వాటిని నియంత్రించడంలో కేంద్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఖాళీ పోస్టులను కూడా భర్తీ చేయలేదని, పైగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఉన్న ఉపాధి అవకాశాలు కూడా కోల్పోయారని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, కార్పొరేట్లని తరిమికొట్టాలని ,దేశాన్ని రక్షించాలనే నినాదంతో జరుగు ఈ ఆందోళనలో అన్ని కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, మహిళా, విద్యార్థి లోక మంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో రైతు కూలీల దగ్గర రైతు , వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వాలు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సం ఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ సాగర్, రాష్ట్ర నాయకులు ఎండీ జబ్బార్, జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, రైతు సంఘం సీనియర్ నాయకులు నాగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎం కృష్ణయ్య, భాస్కర్ , కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు భగత్, నాయకులు వెంకటయ్య, తిరుపతయ్య, బాలస్వామి, సీఐటీయూ నాయకులు జీ.వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయ కులు ఎం. వెంకటయ్య, నిరంజన్, డీవైఎఫ్ఐ నాయ కులు ఆంజనేయులు, ఖాజా, భాస్కర్ గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇంచార్జిని కలిసిన కృష్ణవర్ధన్‌రెడ్డి

మదనాపురం : ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ దీప్ దాస్ మున్షీని మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామానికి చెందిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా కృష్ణవర్ధన్ రెడ్డి మంగళవారం గాంధీ భవన్ లో కలిశారు.ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి విద్యార్థి ఫెడరేషన్ పనితీరు పట్ల పలు అంశాలపై వివరించారు.



BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION
AT: KHAIRATABAD
RP.No.31/2023

Between:
The Authorized Signatory, M/s Sundaram Finance Limited 21, Patullosroad, Chennai, Tamilnadu State 600002
...Petitioner/Opp.party No.4
AND
1.C.Sridhar Reddy, S/o.C.Ragha nath Reddy, aged 40 years, Occ: Agriculture, R/o.H.No.2-2, Raman pad Village, Madanapur mandal, Wanaparthy District
[COMPLAINANT]
2.Sri.Palamuru Agro Industries, Authorized Dealer ESCORTS HARVESTERS & BALKAR BOXES, represented by its Proprietor, Suresh Kumar Reddy, near HP Petrol Pump, Hyderabad road, Kothakota, Wanaparthy District 509381,
3.Authorized Signatory, ESCORTS AGRI MACHINERY, Escort Ltd. Registered office, 15/5, Madhura road, Fareedabad, Punjab State - 121007
4.Authorized Signatory, Guru Nanak Agri. Engineering Works, BALKAR Self Propelled Harvester, HO & Works, Barnala Bathinda road, Opp: Power House, HANDIAYA, Dist. Barnala, Punjab State.
[FORMAL PARTIES]
...Respondents/Opp.parties

In obedience to the directions of the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission in **RP.No.31/2023 dated:14-12-2023** directed the Petitioner to get the Notice published in the local edition of Nava Telangana News paper, and accordingly the publication is being made. The matter now stands posted **to 08-2-2024,** for Respondent No.1, appearance either in person or through a counsel. If you fail to appear, the Hon'ble commission may pass appropriate orders by setting you as exparte.

//BY ORDER OF STATE COMMISSION//
Counset for Appellant
A.Naveen Kumar
ADVOCATE
15-93 Kodandaramnagar, Dilsukhnagar, Hyderabad

ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం : ఎమ్మెల్యే



వనపర్తి రూరల్ : ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పరిధిలోని చందాపూర్‌లో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి తను గెలిచిన తర్వాత మొదటిసారి చందాపూర్‌లో విజయోత్సవ సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చినటువంటి హామీలకు కట్టుబడి ఉంటామని, తనకు మంచి మెజార్టీ ఇచ్చి తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు చందాపూర్ గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. మొదటిసారిగా ఆయన రాక సందర్భంగా గ్రామస్తులందరూ డప్పుల మధ్య ఎమ్మెల్యేని ఊరేగిస్తూ సభాస్థలికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని, తప్పకుండా చందాపురంను దత్తత తీసుకుంటానని తెలిపారు. చందాపూర్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణలో 741 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. తనను గెలిపించిన మాదిరిగానే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం ముకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడిన వ్యక్తులను గెలిపిస్తే అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఉండవని అన్నారు. కెనాల్‌ను తవ్వి రైతులకు సాగునీరు అందిస్తామని చెప్పిన నాయకుడు పెద్దపెద్ద బావులు తోముకొని ఆ భావిలనుంచి ఫామ్హౌస్ కు సాగునీటిని తరలించారని అన్నారు ఈ గ్రామానికి సాగునీరు అందించేందుకు కెనాల్ ను పరిశీలించి వస్తున్నానని ఈ గ్రామానికి చెందిన గొల్లోని కుంట వేదంత చారి కుంటలకు సాగునీటిని మళ్లిస్తే అక్కడి నుంచి గ్రామానికి చెందిన 250 ఎకరాలకు నీరందుతుందని, అందుకు సంబంధించి అధికారులకు ఆదేశించడం జరిగిందని, వారం రోజుల్లో సర్వే నిర్వహించి పనులు ప్రారంభిస్తారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలలో రెండు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేయడం జరిగిందని, మిగిలిన గ్యారంటీల కోసం గ్రామగ్రామాన ఉన్న డాటా తీసుకున్న దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని 100 రోజులలో ప్రతి ఒక్కరూ లబ్ధి పొందే విధంగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి , మాజీ జెడ్పీటీసీ వెంకటయాదవ్ , సర్పంచ్ చెన్నారెడ్డి, ఉపసర్పంచ్ శేఖర్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు , యువత అధ్యక్షులు గోపాల్ , ఎంపీడీవో సుదర్శన్, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్, నాయకులు వెంకటరెడ్డి , చల్మా రెడ్డి , సుధాకర్ , దేవేందర్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కుర్షీద్‌సాబ్‌కు ఘన సన్మానం



ఊట్కూర్ : మండల కేంద్రానికి చెందిన కుర్షీద్‌సాబ్ ఇటీవల మక్కా మదీనాలో ఉమ్రా చేసి వచ్చిన సందర్భంగా మంగళవారం మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ యువనాయకులు కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో కుర్షిద్ సాబ్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే కుర్షిద్ సాబ్ కార్తీక్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మణెమ్మ కాంగ్రెస్ నాయకులు లింగం మోహన్ రెడ్డి, జలాల్ , సత్యనా రాయణరెడ్డి, బస్వరాజ్‌గౌడ్ ,గ్రామస్తులు , అభిమానులు పాల్గొన్నారు

నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
బుధవారం | జనవరి 10, 2024 | www.navatelangana.com

జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా వెంకటయ్య యాదవ్



నవతెలంగాణ -కల్వకుర్తి

కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా చారకొండ మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వెంకటయ్య యాదవ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం డీసీసీ అధ్యక్షులు,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వెంకటయ్య యాదవ్ కు నియామక పత్రాలను అందజేశారు. నాపై ఎంతో నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్ష పదవి కట్ట పెట్టినందుకు పార్టీ సీనియర్ నాయకులతోపాటు నియోజ కవర్గ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గంజాయి పట్టివేత



నవ తెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలో వెహికిల్ చెకప్ చేస్తున్న పోలీసులు అనుమానస్పద ముగ్గురు వ్యక్తుల నుంచి 50 గ్రాముల గంజాయి ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ మహేందర్ తెలిపారు. పట్టుబడినవారిలో ఇద్దరు యూపీ వాసులు మరియు ఒకరు జడ్చర్ల వాసిని తెలిపారు. వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలోని పలువురు లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను స్థానిక నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ గుమ్మకొండ రాములు, వార్డు సభ్యులు రవి గౌడ్ తదితరుల సహకారంతో గ్రామానికి చెందిన పలువురు మహిళలకు చెక్కులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు వారు లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీకాంత్ రెడ్డి, పాండురంగారెడ్డి, ఎముక రవి, శ్యాంసుందర్ రెడ్డి, మహేష్, మల్లయ్య, బీరయ్య, కోటయ్య, రాములు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు పార్లమెంటు స్థానాలలో కాంగ్రెస్ విజయం ఖాయం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ- కల్వకుర్తి

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో ఉన్న రెండు స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరని ఆయన తెలిపారు. మంగళవారం హైదరాబాదులో మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం రాత్రి ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారని ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహంపై ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలతో చర్చించారని చెప్పారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీల పని అయిపోయిందని ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని అన్నారు. నాగర్ కర్నూల్, మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసి తీరుతుందని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలలో ఇప్పటికే రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎమ్మెల్యేలతో పాటు ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించినట్లు కసిరెడ్డి తెలిపారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల మహిళలు సంతోషంగా ఉన్నారని అన్నారు. త్వరలోనే మిగతా పథకాలను అమలు చేసేందుకు మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయలేదని అందుకే వారిని ప్రజలు చిత్తుగా ఓడించారని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తానని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో మోడీ చెలగాటం ఆడడం సరికాదు

- ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ ఉద్యోగాల భర్తీ పైన ఎందుకు లేదు
- రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ క్యాలెండర్‌ని తక్షణమే ప్రకటించాలి: బి శివ వర్మ డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ నాగర్ కర్నూలు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు వర్దం సైదులు అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శివవర్మలి హాజరై మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగ యువకులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ గడిచిన 10 సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ సందర్భంగా కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు మతం పేరుతో కులం పేరుతో చిచ్చు పెట్టడం తప్ప బిజెపి ప్రభుత్వం నిరుద్యోగుల గురించి పట్టించుకోకుండా కాలయాపన చేస్తూ కాలం సాగదీస్తూ ఉన్నారు నరేంద్ర మోడీ ఎన్నికల పైన ఉన్నంత శ్రద్ధ ఉద్యోగాల పైన ఉపాధి పైన ఆరోగ్యం పైన ఎందుకు లేదని ఆయన ఈ సందర్భంగా విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటీకరణ చేస్తూ ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టే ప్రయత్నంలో నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారు తప్ప ఉద్యోగాలు కల్పించే దాంట్లో పూర్తిగా వైఫల్యం చెందారని వారన్నారు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాల జాడ ఎక్కడ పోయిందని వారు ఎదవ చేశారు తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ క్యాలెండర్ ని ప్రకటించాలని టీఎస్పీఎస్ ప్రక్షాళన తరవీగతను పూర్తిచేసి ఉద్యోగాల ప్రకటన చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో లిడివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాం, శివశంకర్, అరుణ్, నాయకులు శివ, శివాజీ, శీను, రాజులి తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు వెంటనే అమలు చేయాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి



నవ తెలంగాణ కందనూలు

దేశంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందిందని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగల్ విండో సహకార పరపతి సంఘం సమావేశం మందిరంలో జరిగిన జిల్లా సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో మహిళల పాత్ర పెంచడానికి రూపొందించిన మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని ప్రస్తుతం లోక్ సభలో 542 ఎంపీ సీట్లకు గాను కేవలం మహిళా ఎంపీలు78 మంది మాత్రమే ఉన్నారు రాజ్యసభలో 224 సీట్లకు గాను కేవలం 24 మంది మాత్రమే మహిళలు ఉన్నారు మొత్తం కలిపి 102 మంది మహిళ ఎంపీలు మాత్రమే ఉన్నారు. ఈ లెక్కన చూస్తే పార్లమెంటులో 13.3శాతం మాత్రమే మహిళలకు అవకాశం ఉందని ఆమె అన్నారు.. ఈ సంఖ్యను 33శాతం పెంచాలని ఉద్దేశంతో మహిళా రిజర్వేషన్ బిల్లు తెచ్చారు దాదాపు 27 సంవత్సరాల క్రితమేఈ బిల్లుకు అంకురార్పణ జరిగింది 1996లో హెచ్డీ గౌడ సారథ్యంలోనే యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం లోక్ సభ ఈ బిల్లును ప్రవేశపెట్టింది తర్వాత వాజ్పేయి మన్మోహన్ సింగ్ ప్రభుత్వాలు హయాంలో ప్రవేశపెట్టిన ఈ బిల్లు ఆమోదానికి నోచుకోలేదు చివరకు 2010లో రాజ్యసభ ఆమోదం పొందిన లోక్ సభ లో మాత్రం పెండింగ్లో ఉండిపోయింది 2014 లోక్ సభ రద్దు కావడంతో బిల్లు మరుగున పడిపోయింది మరలా తొమ్మిదేళ్ల తర్వాత బిల్లు తెరమీదకి వచ్చింది ఈసారి కేబినెట్ ఆమోదం తెలపడంతో లోక్ సభ లో ప్రవేశపెట్టారు ఉభయసభలు ఆమోదం పొందాక లోక్ సభ రాష్ట్రాల శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బిల్లును తీసుకొచ్చారు.. ఈ బిల్లుకు నారిశక్తి వందన్ గా నామకరణం చేశారు కానీ ఇది రిజర్వేషన్ బిల్లు 2027 లోక్ సభ ఎన్నికల తర్వాత ఈ బిల్లు కార్యరూపం దాల్చుతుందని, దేశ ప్రధాని చెప్పడం సిగ్గుచేటు అనే విషయమని ఆమె అన్నారు. అందులో భాగంగా ఈ బిల్లు కార్యరూపం దాల్చితే మహిళా ఎంపీల సంఖ్య 181 పెరుగుతుంది కానీ మహిళల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కక్షపూరిత ఫలితంగా ఈ బిల్లు పెండింగ్లో ఉండిపోయిందన్నారు. పేరుకు మాత్రం కేంద్ర ప్రభుత్వం మహిళలకు సమాన అవ కాశాలు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం బిల్లును కార్య రూపం దాల్చడంలో విఫలం చెందారని ఆమె అన్నారు.అందులో భాగంగా గుజరాత్ లో జరిగిన బిల్ కిస్ బాను హత్య కేసులో గుజరాత్ హైకోర్టు ఏకపక్షంగా తీర్పునిచ్చి నిందితులకు శిక్ష తగ్గించడం హేయమైన చర్య అని అన్నారు. ఈ తీర్పు దేశంలో మహిళల యొక్క రక్షణకు భద్రత లేకుండా పోతుందని కావున మహిళలకు న్యాయవ్యవస్థ పట్ల నమ్మకం కలగాలని ఉద్దేశంతో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దోషులను వెంటనే లొంగిపోవాలని చెప్పడం వల్ల దేశంలో మహిళల పట్ల చట్టాల మీద నమ్మకం కలిగిందని ఆమె అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే 33% రిజర్వేషన్లు అమలు అమలు చేయాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నిర్మల ప్రధాన కార్యదర్శి గీత ఉపాధ్యక్షులు వెంకటమ్మ ఈశ్వరి దీపా లలిత జయమ్మ కృష్ణవేణి భాగ్యమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు నిధులను విడుదల చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధ పర్వతాలు



నవ తెలంగాణ- బిజినేపల్లి

రైతుబంధు నిధులు ఆలస్యం కావడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే విడుదల చేసి రైతన్న ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్ర సమావేశం మంగళవారం మండల కేంద్రంలో జరిగింది ఈ సమావేశానికి శాఖ కార్యదర్శి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వర్గం పర్వతాలు మాట్లా డుతూ రైతుబంధు నిధులు ఆలస్యం కావడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే విడుదల చేసి రైతన్న ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వందరోజుల్లో అమలు చేయాలన్నారు. ఆ మేరకు ప్రభుత్వానికి సహకారం అందుతుందని తెలిపారు. ఎన్నికల హామీలను అభయస్థం గ్యారెంటీలుగా దరఖాస్తులు స్వీకరించడం మంచి పరిణామం వెంటనే వాటిని క్రోడీకరించి సర్వే నిర్వహించి వాస్తవ లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి హనుమంతు, సభ్యులు సుధాకర్, మల్లేష్, రుక్మద్దీన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

టెక్నాలజీతో కూడిన విద్యతోనే ఉన్నత స్థాయికి..

నవ తెలంగాణ- వెల్దండ

విద్యార్థులు మారుతున్న సమాజంతో పాటు విద్య రంగంలో వస్తున్న టెక్నాలజీ ఉపయోగించుకొని జీవితంలోకి ఉన్నత స్థాయికి రావాలని బొల్లం పల్లి ఎంపీటీసీ తలసాని వెంకటరెడ్డి , మాజీ సర్పంచ్ లాలూ నాయక్ అన్నారు. మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డిరాఘవేందర్ రెడ్డి పదో తరగతి విద్యార్థులకు సమకూర్చిన స్కాన్ లెర్న్ పాఠ్యపుస్తకాలను విద్యార్థినీ విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. నియోజకవర్గంలో ఐక్యత ఫౌండేషన్ సేవలను కొని యాడా రు. ఈ కార్యక్రమంలో ప్రధానోధ్యాయుడు వెంకటేశ్వర్, గ్రామ పెద్దలు బ్రహ్మా చారి,రామకృష్ణ, వెంకట్ రావ్, మధు, మల్లేష్, ఉపాధ్యాయులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్ యాదవ్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.



బాలుడికి తెలుగు బుక్ ఆఫ్ అవార్డు

- రెండు సంవత్సరాల ఒక నెల వయసులోనే జాతీయ గీతాలాపనతో జాతీయస్థాయిలో అవార్డు
- నాగర్ కర్నూల్ జిల్లా బసవోజు రామ్‌నరేన్ చారి



నవతెలంగాణ- కందనూలు

రెండు సంవత్సరాల ఒక నెలల బాలుడిలో వివిధ కోణాల గురించి అద్భుతమైన జ్ఞానంరెండేళ్ల వయసులో అద్భుత రికార్డు.. అనేక పతకం సాధించిన చిచ్చరపిడుగు.. జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ప్రశంసలు.. బసవోజు రమ్ నరేన్ చారి నాగర్ కర్నూలు జిల్లాలోని పెంట్లవెల్లి మండలం కోందూరు గ్రామంలో జూలై 22, 2021న జన్మించాడు. 2 సంవత్సరాల 1 నెల వయస్సులో, బాలుడు జాతీయ గీతం జన గణ మన ఆలపించి చెప్పడం ద్వారా జాతీయస్థాయిలో సరి కొత్త రికార్డు సృష్టించాడు.మంగళవారం కలెక్టరేట్లో తల్లిదండ్రులతో కలిసి వచ్చిన బాలుడిని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ బాలుడి ప్రతిభను గుర్తించి అభినందించారు.బాలుడి మరిన్ని పతకాలు సాధించి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని బాలుడిని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆశీర్వదించి, బాలుడిని ఆ విధంగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను అభినందించారు. బాలుడి తల్లిదండ్రి తెలుగు బుక్ ఆఫ్ అవార్డు గ్రహీత బసవోజు బ్రహ్మచారి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఎంపీపీ ఎస్ పెద్దకోతపల్లి పాఠశాల యందు ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. తల్లి బసవోజు భవాని ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీ యుపిఎస్ నల్లవెల్లి పాఠశాల యందు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. అబ్బాయి పుట్టినరోజు జులై 22 2021 అంటే 22 బై ఏడు22 బై ఏడు అనేది గణితంలో పై విలువకు సమానము అంటే మా అబ్బాయి గణితానికి సంబంధమైన రోజు జన్మించడము తల్లిదండ్రులకు ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. ఎందుకనగా భారతీయ గణిత శాస్త్రవేత్త ప్రపంచంలో కెల్లా గణితంలో ప్రముఖ మేధావి శ్రీనివాస రామానుజన్ అయ్యగారు అయ్య%శీ%గారు గణితంలో చేసిన కొన్ని ప్రయోగాల మీద నేను కొన్ని లెక్కలను కనుగొనడం జరిగింది గణితంలో శాస్త్రవేత్తగా ఎదగాలన్న నా ఆలోచనకు అనుకూలంగా మా అబ్బాయి ఆరోజు జన్మించడం మాకు ఎంతో నమ్మకాన్ని కలిగించిందని చెప్పారు. అబ్బాయికి నానమ్మ తాతయ్య లేకపోవడం వల్ల కడుపులో ఉన్నప్పటినుండి తల్లిదండ్రులు పాఠశాలకు తీసుకువెళ్లే వాళ్ళు అబ్బాయి బసవోజు రామ్ నరేన్ చారి. స్కూలుకు తీసుకు వెళ్లేటప్పుడు పరిసరాలలోని ప్రతి అంశాన్ని ప్రతి వ్యక్తిని చూసి ఇతరులు పలికే మాటలను కొన్ని జంతువులను కొన్ని వస్తువులను అనుకరించి వాటిని జ్ఞాపకం ఉంచుకొని మళ్లీ గుర్తు చేసే ప్రయత్నం చేసేవాడు అప్పుడు అబ్బాయికి అనుకరణ శక్తి ఎక్కువగా ఉంది దానితోపాటు జ్ఞాపక శక్తి కూడా బాగుంది అని వారు గ్రహించారు. అదేవిధంగా స్కూల్లో పిల్లలకు తల్లి బోధిస్తున్నప్పుడు బోధించే అంశాలను తను వింటూ వాటిని చిన్న వయసులోనే తిరిగి చెప్పడం వారు గ్రహించారు.అయితే అబ్బాయికి మెమొరీ పవర్ దానితోపాటు అనుకరణ శక్తి ఎక్కువ ఉందని గ్రహించి కొన్ని అంశాలు వారు నేర్పడం జరిగింది అందులో ముఖ్యంగా 10 నెలల అప్పుడే పక్షుల బొమ్మలు జంతువుల బొమ్మలు వివిధ వస్తువుల వాటిని అడుగుతే గుర్తించి చూయించేవాడు. ఆ విధంగా 2 సంవత్సరాల 3 రోజులకు భారతదేశం యొక్క జాతీయ గీతం మొత్తము చెప్పడము జరిగింది. గతంలో ఈ రికార్డు 2 సంవత్సరాల 3 నెలల 12 రోజుల ఉన్న శాన్వి క్రియా కిరియా కోల్కత్తా వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన అమ్మాయి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించింది ఆ రికార్డును రెండు సంవత్సరాల ఒక నెల ఒకరోజు వయసుగల అశ్విని సాలెం తమిళనాడు రాష్ట్రానికి చెందిన అమ్మాయి ఆ రికార్డును బ్రేక్ చేసింది. అయితే ఇప్పుడు నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన ఈ అబ్బాయి 2 సంవత్సరాల 3 రోజులకు జాతీయ గీతం జనగణమన మొత్తం పాడి వారి రికార్డును బ్రేక్ చేసి భారతదేశంలోనే అతి చిన్న వయసుకుడిగా రికార్డు నెలకొల్పాడు. దానికిగాను గుర్తింపుగా తెలుగు బుక్ ఆఫ్ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని బాలుడి తల్లిదండ్రులు తెలిపారు. దానితోపాటు ఇంట ర్నేషనల్ బుక్ ఆఫ్ అవార్డు కూడా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ అబ్బాయి 2 సంవత్సరాల 1 నెల 25 రోజులకు భారతదేశం యొక్క 29 రాష్ట్రాలు వాటి రాజధానులను సీక్వెన్స్ ఆర్డర్లో రాష్ట్రాలు రాజధానులు చెప్పడము జరిగింది దానితోపాటు మధ్య మధ్యలో ఎక్కడ అడిగినా ఆ రాష్ట్రాల యొక్క రాజధానుల పేర్లు మొత్తం చెప్పడం జరిగింది. అయితే గతంలో ఈ రికార్డు ముదునూరి సౌఖ్య భీమవరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఇండియా 3 సంవత్సరాల 3 నెలల 14 రోజులు ఉన్నప్పుడు ఆ అమ్మాయి ఈ రికార్డు నెలకొల్పింది దానిని ఇప్పుడు నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఈ బాలుడు బ్రేక్ చేయడం జరిగింది.దానికిగాను అబ్బాయికి మల్టీ టాలెంటెడ్ కిడ్ సూపర్ టాలెంటెడ్ కిడ్ వన్ వన్ ఇన్ ఏ మిలియన్ టాలెంట్ కింద ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ అందజేయడం జరిగింది.ఆ విధంగా పది నెలల వయసులోనే జంతువులు పక్షులు చెస్ కాయిన్స్ ఇలా కొన్ని అక్షరాలను మాటలు రానందువల్ల మనం అడిగితే వాటిని గుర్తించి చూయించేవాడు ఒకటిన్నర సంవత్సరాల తర్వాత జంతువుల పేర్లు పక్షుల పేర్లు కొన్ని శ్లోకాలు చెస్ కాయిన్స్ వన్ టూ లు ఆల్ఫాబెట్ వర్ణమాల అక్కడక్కడ తప్పులతో చెప్పేవాడు.అప్పుడే అబ్బాయి యొక్క టాలెంట్ను గుర్తించి కొన్ని రికార్డు సంస్థల వారికి తల్లిదండ్రులు అప్లై చేసుకోవడం జరిగింది. అయితే వారు అబ్బాయి టాలెంటును గుర్తించి అతి చిన్న వయసులో తనకు ఉన్నటువంటి జ్ఞాపకశక్తిని గుర్తించి తను బ్రేక్ చేసిన రికార్డులను గుర్తించి ఐదు జాతీయ అవార్డులు ప్రధానం చేయడం జరిగింది.అవి భారతదేశంలోనే అతి చిన్న వయసులో జనగణమన పాడినందుకు తెలుగు బుక్ ఆఫ్ అవార్డు మొదటగా ఈ బాలుడికి రావడం జరిగింది.మల్టీ టాలెంటెడ్ సూపర్ టాలెంటెడ్ కిడ్ వన్ ఇన్ ఏ మిలియన్ అంశంలో భాగంగా ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ అవార్డు ప్రధానం చేయడం జరిగింది. అదేవిధంగా వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వాళ్ల అవార్డును ప్రధానం చేయడం జరిగింది. అదేవిధంగా ఇండియాస్ వరల్డ్ రికార్డ్ సంస్థ వాళ్ల అవార్డును ప్రధానం చేయడం జరిగింది. ఈ విధంగా ఈ బాలుడు ఒక టాలెంటును జ్ఞాపకశక్తిని గుర్తించి ఐదు జాతీయ అవార్డులు అందజేయడం జరిగింది త్వరలో గిన్నిస్ వరల్డ్ రికార్డు వాళ్లకు అప్లై చేయడం కోసం ప్రయత్నం చేశారు. బాలుడి యొక్క తల్లిదండ్రులుగా మరియు ఉపాధ్యాయులుగా మేము పిల్లలకు పిల్లల యొక్క తల్లిదండ్రులకు ఇచ్చే సమాచారం ఏమనగా ప్రతి పిల్లవాడికి కూడా ఖచ్చితమైన టాలెంటు ఉంటుంది దాని తల్లిదండ్రులు గుర్తించి వాళ్ళను నిరంతరము మన ఆధీనంలో ఉంచుకొని వాళ్లకు ఏం కావాలో అది మన అందిస్తే ఆ పిల్లలు నేటి బాలలే రేపటి పౌరు లుగా భారతదేశానికి గొప్ప పేరు తెచ్చే వాళ్లుగా మనము తయారు చేయ గలుగుతామని తల్లిదండ్రిగా ఉపాధ్యాయులుగా వారు తెలియపరిచారు.



సఫాయి కార్మికుల కుటుంబాల అభివృద్ధలకి అధికారులు కృషి చేయాలి

- జాతీయ కమిషన్ సఫాయి కర్మచారి సభ్యుడు డాక్టర్ పి.పి వావా
- అసమానతలు లేకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలి





నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూలు జిల్లాలో సఫాయి కర్మచారీలకు అమలు చేస్తున్న కార్యక్రమాలపై సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యుడు డాక్టర్ పి.పి వావా సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి మంగళవారం నాగర్ కర్నూల్ బాబు జగ్జీవన్ రామ్ భవనంలో అధికారులు, సఫాయి కర్మ చారీలు, ప్రతినిధులతో జాతీయ కమిషన్ సభ్యులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పి.పి వావా మాట్లాడుతూ సమాజం ఆరోగ్యంగా ఉండాలని కష్టపడే సఫాయి కర్మచారీలకు ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక సాయం, బ్యాంకు రుణాలు అందించాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్య శిభిరాన్ని నిర్వహించి వారికి వైద్య సేవలందించాలన్నారు. పరిసరాలను శుభ్రపరిచే కార్మికులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వారి కందించే జీతాలు తక్కువగా ఉన్నాయని, జీతం పెంచడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి కనీస వేతనాలు దక్కేలా చట్టాలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. సఫాయి కార్మికులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని కార్మి కులను అడిగి తెలుసుకున్నారు. సఫాయి కర్మచారీస్ కోసం కేంద్రప్రభుత్వం ఎలాంటి సెక్యూరిటీ లేకుండా బ్యాంకుల ద్వారా నేరుగా రూ.15 నుంచి 40 లక్షల వరకు రుణ సదుపాయం అందిస్తుందని, మెరుగైన జీవనోపాధి శిక్షణ తరగతుల కోసం నెలకు 1500 రూపాయలు 8 మాసాల పాటు అందిస్తుందని ఆయన తెలిపారు. కార్మికులకు తప్పనిసరిగా మూడు జతల యూనిఫామ్స్ ఇవ్వాలని ప్రతి మూడు నెలలకొకసారీ వైద్య పరీక్షలు జరుపాలని సూచించారు. అవసరమైన నూనె, సబ్బులు, బ్లౌజులు సకాలంలో ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.కార్మికుల కోసం ప్రత్యేకంగా ఐడెంటి కార్డులను రూపొందించి అందులో పిఎఫ్, జీతం, బ్లడ్ గ్రూప్ తదితర పూర్తి కార్మికుల సమాగ్రా సమాచారం ఉండేలా చూడాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలను కార్మికులకు వివరించి చైతన్య పరచాలన్నారు. అర్హులైన కార్మికుల కులందరికీ రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్మికుల పిల్లల చదువులకై అన్ని రకాల పాఠశాలల్లో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించబడిందని ఆయన సూచించారు. అంతకుముందు స్థానిక సంస్థల అధినం కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.....సఫాయి కర్మచారుల మౌలిక వసతుల అభివృద్ధి సంక్షేమానికి 1994లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అయన తెలిపారు. జిల్లాలో సఫాయి కార్మికుల సంక్షేమానికి అన్ని శాఖల అధికారులు కృషి చేస్తున్నట్లు వారికి కావాల్సిన మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు అయిన తెలిపారు. ఇంతకుముందు జాతీయ కమిషన్ సభ్యులకు అదనపు కలెక్టర్ పూల బొక్కే తో స్వాగతం పలికి, అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. పలువురు సఫాయి కార్మికులు తమ సమస్యలను కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల సమస్యలను అధికారుల పరిష్కరించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామ్‌లాల్, డీఎంహెచ్ఓ సుధాకర్ లాల్, ఎల్డీఎం కౌన్సిల్ కిషోర్ పాండే, ఏసి రాజశేఖర్ రావ్, బిసి వెల్ఫేర్ అధికారి శ్రీధర్ జీ, డిఆర్డిఏ అదనపు పిడి రాజేశ్వరి, నాగర్ కర్నూల్ కొల్లాపూర్ కల్వకుర్తి అచ్చంపేట మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల అధికారులు సఫాయి కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
జోగులాంబ గద్వాల
బుధవారం జనవరి 10, 2024 www.navatelangana.com

దీపాదాస్ మున్షీని కలిసిన వెంకటేష్



ధరూరు : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జీ దీపా దాస్ మున్షీని ఎన్ ఎస్‌యూ ఐ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు వెంకటేష్ కలిశారు. మంగళవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దీపాదాస్ మున్షి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించే విధివిధానాలు, అలాగే గద్వాల్ నియోజక వర్గ సమస్యలపై చర్చించడం జరిగిందని ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ తెలిపారు.

సంగంబండను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి : ఎమ్మెల్యే



ఊట్కూర్ : సంగంబండ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని వీటిగ్గానూ కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. మంగళవారం మక్తల్ సమీపంలోని సంగంబండ ప్రాజెక్ట్ దగ్గర ఉన్న సంగంబండ ప్రాజెక్టు క్వార్టర్స్‌ను గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్‌కు వినియోగించుకోవాలని అడిషనల్ కలెక్టర్ మాయాంక్ మిట్టల్ ని ఎమ్మెల్యే కోరారు. అనంతరం సంగం బండ ప్రాజెక్టును సందర్శించి దానిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని,అందుకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం సంగంబండ ప్రాజెక్టులో ఎల్లవేళలా నీరుండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. తదితర అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ ఆలయ అభివృద్ధికి కృషి

- కేంద్రమంత్రి సత్యపాల్ సింఘ్ బఘేల్
- ఆశా, అంగన్‌వాడీవర్కర్ల వేతనాలపై పునఃసమీక్షిస్తాం

అలంపూర్ : జోగుళాంబ ఆలయ అభివృద్ధికి కేంద్రం నుంచి సహకారం అందిస్తామని కేంద్రమంత్రి సత్యపాల్ సింఘ్ బఘేల్ అన్నారు. మంగళవారం రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠమైన అలంపూర్ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయాలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యపాల్ సింగ్ బఘేల్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టరు అపూర్వ చౌహాన్, ఆర్డీఓ చంద్రకళ, ఆలయ ఈఓ పురేందర్ కుమార్, చైర్మన్ చిన్నకృష్ణయ్య, ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ పూర్ణకుంబంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేయాగా ఆలయ ఈఓ చైర్మన్ లు శేషవస్త్రాలు, అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. పూజా కార్యక్రమం అనంతరం ఇక్కడి ప్రాంతం వైశిష్ట్యాన్ని అడిషనల్ కలెక్టరు కేంద్రమంత్రికి వివరించారు. అనంతరం కేంద్రమంత్రి విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడి ఆలయాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పై దేవస్థానం వారు నివేధిక ను డీపీఆర్ రూపంలో అందజేస్తే సంబంధిత శాఖ మంత్రి కిషన్ రెడ్డి ద్వారా ఇక్కడి ఆలయాల అభివృద్ధికి కేంద్రం సహకారాన్ని అందిస్తా మన్నారు. అలాగే తనకు అంగన్ వాడీ, ఆశా వర్కర్లు అంటే ఎనలేని గౌరవం ఉందని, వారు అత్యంత తక్కువ వేతనాన్ని పొందుతూ అత్యధిక సేవలను అందిస్తుంటారని అన్నారు. వారి సేవలను దృష్టిలో ఉంచుకుని వేతన పెంపునకు పునసమీక్షకు చొరవచూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మంజుల, సీఐ రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామ చంద్రారెడ్డి, స్థానిక వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.





ముగ్గుల పోటీలను జయప్రదం చేయండి

- అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈ నెల 11వ తేదీన (గురువారం) ఎంఏఎల్‌డీ కళాశాల గ్రౌండ్ లో నిర్వహించనున్న ముగ్గుల పోటీలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద కోరారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అందులో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ముగ్గుల పోటీలకు మహిళలు , విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ముగ్గులపోటీల్లో విజేతలుగా నిలిచిన వారికీ మొదటి , రెండవ, మూడవ బహుమతులను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రేవతి , జయమ్మ మంజుల తదితరులు పాల్గొన్నారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- ఎంపీపీ విజయ్ కుమార్
- పదో తరగతి విద్యార్థులతో ఎంపీపీ ముఖాముఖీ



గట్టు : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థుల 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు గట్టు ఎంపీపీ విజయ్‌కుమార్ ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనికి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖీ చర్చ అని నామకరణం చేశారు. ఇందులో భాగంగా మంగళవారం చాగదోన , ఇందువాసి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువు తున్న విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి చర్చలో పాల్గొని మాట్లా డారు. మండలంలోని పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఎగ్జామినేషన్ కిట్‌ను తన సొంత ఖర్చులతో అందజేశారు. ఎంపీపీ విజయ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువు అనేది చాలా ముఖ్యం అందులో పదో తరగతి ఉత్తీర్ణత అనేది ఎంతో ఆవశ్యకం అని తెలిపారు.అందుకే ఈ పదో తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని అన్నారు. గట్టు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని పదవ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు . మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులు 10/10 జీపీ పాయింట్లు సాధించాలనిచ, అదేవిధంగా పదికి పది పాయింట్లు తెచ్చుకున్న వారికి రూ.5016అందజేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో పదో తరగతి విద్యార్థిని దీనావతి తన ఆవేదనను వ్యక్తం చేయడంతో ఆ విద్యార్థిని ఆవేదనను అర్థం చేసుకొని తల్లి తండ్రులు పిల్లల చదువు పట్ల శ్రద్ధను తెలుసుకొని మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- టీడబ్ల్యూఓ ముషాయిదా బేగం



ఉండవల్లి : బాలికల చట్టాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జోగులాంబ గద్వాల జిల్లా టీడబ్ల్యూఓ ముషాయిదా బేగం అన్నారు. మంగళవారం మానవపాడు మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, ఉపాధ్యాయులు స్థానికులతో రక్షణ చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలను పనిలో పెట్టుకోకూడదని, పెండ్లి ఈడు వచ్చిన తర్వాతనే పెళ్లి చేయాలని అన్నారు. ప్రభుత్వం పేదవిద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకోని ముందుకుసాగాలని సూచించారు. ఆడపిల్లలు అనారోగ్యాల పాలు కాకుండా ఆరోగ్య కేంద్రాల్లోనూ ఉచితంగా వైద్య సేవలు ప్రత్యేకంగా పాఠశాలలు, గురుకులాలు ఏర్పాటు చేసిందని, వాటిని సద్విని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమణారావు, ఎస్ఐ రాము, షీ టీం సభ్యులు రవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు , తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వెనకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలి..

ఉండవల్లి ప్రభుత్వ పాఠశాలలోనూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. మంగళవారం ఉండవల్లి మండలంలోని వెంకటరమణ కాలనీలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన పుస్తకాలను పూర్తిస్థాయిలో చదివించి అభ్యసన ప్రక్రియ కొనసా గించాలన్నారు. విద్యార్థులు వసతులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారాయణ , విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు షీ టీమ్ : ఏఎస్ఐ శ్రీదేవి

నారాయణపేటటౌన్ : ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. షీ టీం ఆధ్వర్యంలో మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల మార్కెట్‌లైన్‌లో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ జిల్లాలో మహిళల హక్కులు, రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశా లలు, కళాశాలలో, బస్టాప్ తదితర ప్రాంతాలలో అమ్మాయిలను వేధింపులకు గురిచేస్తే.. షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 కు లేదా డయాల్ 100 కు కాల్‌చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో షీ టీమ్ పోలీ సులు , బాలరాజ్,సమిన, లాయక్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



మండలాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఊట్కూర్ : మండలాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని పులుమామిడి గ్రామంలో నిర్వహించిన సభకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ సంగంబండ ప్రాజెక్టు నుంచి ఉట్కూర్ గ్రామ పెద్ద చెరువులో నీరు నింపి అక్కడి నుంచి జయమ్మ చెరువుకు నీరు నింపటం కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కడెక్కడ కాలువలు అవసరం ఉన్నవాటిని గుర్తించి కాలువలు ఏర్పాటు చేసి సాగు నీటిని అందించి పంటలు పండి రైతన్నలు సంతోషంగా ఉండాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ఊట్కూర్ మండలాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 48 గంటల్లోనే ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారెంటీ లైన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం , ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు వైద్యం కోసం ఖర్చు పెట్టడం ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. తన విజయాన్ని కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే గ్రామంలో ఎమ్మెల్యే వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరణను ప్రారంభించారు. అంతకుముందు స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, అభిమానులు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ వనజ , కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కార్తీక్ రెడ్డి, రవి కుమార్ , గోపాల్ రెడ్డి , బాలకృష్ణ రెడ్డి , ఊట్కూర్ మండల మాజీ ఎంపీపీ మణెమ్మ , కాంగ్రెస్ మండల నాయకులు కొక్కు శంకర్, మల్లేపల్లి అశోక్ , రవి కుమార్, మోహన్ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి , ఎల్కోటి నారాయణరెడ్డి, బసవరాజ్‌గౌడ్, స్థానిక సర్పంచ్ సూరయ్యగౌడ్ , స్థానిక మాజీ సర్పంచ్ పెద్ద సురయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





కలెక్టర్‌కు వినతి

గట్టు : ఎస్సీ,ఎస్టీ చట్టాన్ని సక్రమంగా అమలుచేయాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాచర్ల ప్రకాష్ కోరారు.మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చేసి దళిత గిరిజనులపై దాడులను అరికట్టాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాచర్ల ప్రకాష్ నూతన కలెక్టర్ సంతోష్‌కి శుభాకాంక్షలు తెలుపుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకి ఎస్సీ ఎస్టీలపై 20 నుంచి 30 కేసులు అవుతున్నాయనీ పోలీస్ అధికారులు ఎస్సీ ఎస్టీ ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తుండటంతో పాటు కేసులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 41 సీఆర్‌పీసీ సాకుతో ఎస్సీ,ఎస్టీలపై దాడులు చేస్తున్న కూడా నిందితులను పోలీసు అధికారులు అరెస్ట్ చేయకుండా చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని, బాధితులకు సహాయం క్రింద సకాలంలో పరిహారం అందడం లేదనీ, ప్రతినెల 30న పౌర హక్కుల దినం సక్రమంగా రెవెన్యూ అధికారులు నిర్వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక దృష్టి పెట్టి దళితులకు, గిరిజనులకు న్యాయం చేయాలనీ , ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పించలని కోరారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీల కమ్యూనిటీ భవనాలు నిర్మించాలనీ, జిల్లాలో బీసీ కురుమ సామాజిక వర్గానికి చెందిన వారు మాదాసి మాదారి కురువలమని తప్పుడు మార్గంలో ఎస్సీ సర్టిఫికెట్స్ పొందడానికి ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవిధంగా జోగులాంబ గద్వాల జిల్లాలో గతంలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆ భవనాన్ని వెంటనే నిర్మాణం చేయాలనీ , ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ సమావేశం నిర్వహించి దళిత, గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.

షీ టీమ్‌తో మహిళలకు భరోసా : ఎస్పీ

నారాయణపేటటౌన్ : షీ టీమ్ మహిళలకు భరోసా కల్పిస్తున్నట్లు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం తెలిపారు. మహిళలు, బాలికలు వేదింపులకు గురైతే వెంటనే షీ టీమ్ వాట్సప్ నెంబర్ 8712670398కు సమాచారం ఇవ్వాలని అన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైన ర్యాగింగ్ ఈవ్ టీజింగ్ చేసిన వెంటనే జిల్లా షి టీమ్ పోలీసులను సంప్రదించాలని, నారాయణపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో ,షీ టీమ్, హ్యుమెన్ ట్రాఫికింగ్ తదితర వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భగా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ షీ టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అంది స్తాయని తెలిపారు. షీటీమ్ కంప్లైంట్ క్యూ ఆర్ కోడ్ గురించి తెలియజేస్తూ ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుంచైన ఫిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీటీమ్ కంప్లైంట్ క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ పోస్టర్స్‌ను జిల్లాలో బస్‌లలో, బస్ స్టాండ్ లలో, సినిమా హల్ లు, స్కూల్స్, కళాశాలలు తదితర రద్దీ ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని, జిల్లాలో ఎవరైనా బాధిత మహిళలు షీటీమ్‌కు ఫిర్యాదు చేయదలుచుకున్నప్పుడు ముందుగానే తమ మొబైల్ నందు క్యూ ఆర్ కోడ్ స్కానర్‌ను కలిగి ఉండాలని తమ ఫోన్ తో పోస్టర్ పై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లింక్ వస్తుందని, దీనిని క్లిక్ చేయగానే ఫిర్యాదు ఫోరం ఓపెన్ అవుతుందని తెలిపారు. అందులో పేరు, లొకేషన్ తదితర వివరాలను పూరించి సబ్మిట్ చేయగానే జిల్లా పోలీస్ కార్యాలయంలో షీటీమ్ సాఫ్టవేర్ విభాగానికి చేరుతుందని పేర్కొ న్నారు. అక్కడ నిరంతరం పర్యవేక్షించే సిబ్బంది ఎప్పటి కప్పుడు ఆన్లైన్‌లో వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆ లొకేషన్‌కు దగ్గరలో ఉన్న పోలీస్ అధికారులకు ఫార్వర్డ్ చేయడం ద్వారా సంబంధిత అధికారులు లొకేషన్‌కు చేరుకొని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేధింపులకు గురయ్యే మహిళలు షీటీంకు ఫిర్యాదు చేయదలచు కునే మహిళలు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలను ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశ పూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712670398,లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

జీవో 51, మల్టీపర్పస్ వర్కర్ పద్ధతిని రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



వనపర్తి : గ్రామ పంచాయతీ కార్మికులకు ఆటంకంగా ఉన్న జీవో నెంబరు 51, మల్టీపర్పస్ వర్కర్ పద్ధతిని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఖిల్లా ఘనపురం మండలం విస్తృత స్థాయి సమావేశాన్ని అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో బి. లక్ష్మీనారాయణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ మండల ప్రధానకార్యదర్శి పీ. శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో నెంబరు 51 రద్దు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ పద్ధతి రద్దు చేయాలన్నారు. కనీస వేతము 26000 ఇవ్వాలని, గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని గ్రామాలలో 8 గంటల పని దినాన్ని తప్పక అమలు చేయాలన్నారు. కార్మిక చట్ట ప్రకారం వారాంతపు సెలువులు అమలు చేయాలని, రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్మికులు వారి వారి సమస్యలను చర్చించారు. అనంతరం సిఐటియు వనపర్తి జిల్లా కమిటీ 2024 క్యాలెండర్ విడుదల చేశారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో దాసు, భద్రయ్య, పుష్ప, విజయలక్ష్మి, పల్లపు శ్రీనివాసులు, విజయలక్ష్మి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు
- 70 మంది బేవరేజెస్ లిక్కర్ గోదాం హమాలీలు సీఐటీయూలో చేరిక



వనపర్తి : రాష్ట్రంలోని అన్ని తరగతుల హమాలీలకు సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్ చేశారు. వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామ శివారులో ఉన్న బెవరేజెస్ లిక్కర్ గోదాం డిపో హమాలీలు సీఐటీయూ యూనియన్లో 70 మంది హమాలీలు మంగళవారం చేరారు. తెలంగాణ బెవరేజేస్ హమాలీ యూనియన్ సీఐటీయూ అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు, రాష్ట్ర అధ్యక్షులు ఎల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ , సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు, జిల్లా అధ్యక్షులు ఎం రాజు ,జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, నాయకులు విజయ్, రవి తదితరుల నాయకత్వంలో డిపో కార్మికులు మొత్తం 70 మంది సీఐటీయూలో చేరినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు మాట్లాడుతూ అన్ని తరగతుల హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, హమాలీలకు ప్రమాద బీమా కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 60 దాటిన వారికి పెన్షన్ రూ.6000 ఇవ్వాలని , ఈ హమాలీలకు ప్రభుత్వం ఇల్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కడుకుంట్ల డిపో కార్మికులు రాజు, ప్రభాకర్, రామకృష్ణ, శ్రీను, రామాంజిగౌడ్, సాయి, వెంకటేశ్వర్లు తదితరులు 70 మంది సంఘంలో చేరటాన్ని స్వాగతిస్తున్నామని సీఐటీయూ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రభుత్వం సొంత గోదాము ఏర్పాటు చేయాలని, నిర్మించాలని ఈ వనపర్తి డిపోలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కారం చేయాలని చెప్పి మేనేజర్‌ను కలిసి విన్నవించారు.

పీఆర్టీయూ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా పీఆర్టీయూ తెలంగాణ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను మల్ రెడ్డి రంగారెడ్డి దష్టికి తెచ్చారు. జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొన్నటు సమస్యలు, జిల్లాల పునర్విభజన తర్వాత జిల్లాకు జరిగిన నష్టాన్ని గుర్తు చేశారు. 317జీవో ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కోరారు. జిల్లా ఉపాధ్యాయులు, ఉద్యోగులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు పున్ రెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కేశవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తారి రాజిరెడ్డి, జిల్లా నాయకులు నర్సింహా, కరుణాకర్ రెడ్డి, అదష్టరావు, క్రిష్ణ, కరుణాకర్ రెడ్డి, పవన్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్‌జీటీయూ ఉపాధ్యాయులు

నవతెలంగాణ-తలకొండపల్లి



ప్రాథమిక పాఠశాలలలో ఉన్న సమస్యలు, పనిచేస్తున్న ఎస్‌జీటీయూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్‌జీటీయూ రాష్ట్ర నాయకులు మంగళశారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించేందు ముఖ్యమంత్రి కృషిచేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సహ ప్రధాన కార్యదర్శి పండుగ అంజయ్య, అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



317 జీవోతో అన్యాయం

- కేడర్ సరిచేసి జిల్లా ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి యూటీఎఫ్ వినతి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

గత ప్రభుత్వం 317 జీవోతో రంగారెడ్డి జిల్లా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని యూటీఎఫ్ జిల్లా నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. వారిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాను అశాస్త్రీయంగా విభజించిందన్నారు. ఈ క్రమంలో జిల్లా ఉపాధ్యాయులు, నిరుద్యోగులు 317జీవో కారణంగా తీవ్ర అన్యాయానికి గురయ్యారన్నారు. సీనియార్టీ, వివిధ కారణాల పేరుతో అక్రమంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి రంగారెడ్డి జిల్లాకు వచ్చిన వారి సంఖ్య ఇప్పుడు పని చేస్తున్న క్యాడర్ స్ట్రెంత్ కంటే కూడా ఎక్కువ మంది ఉపాధ్యాయులను కేటాయించారన్నారు. ఫలితంగా ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడ పని చేస్తున్న టీచర్లకు తీరని అన్యాయం చేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ శాస్త్రీయ విధానంతో రంగారెడ్డి జిల్లాకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, కోశాధికారి జగన్నాథ్ శర్మ పాల్గొన్నారు.



రేషన్ షాప్ ప్రారంభించిన కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి గ్రామానికి నూతనంగా మంజూరైన రేషన్ షాపును కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంకటోనిపల్లి గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామానికి నూతనంగా రేషన్ షాప్‌ను మంజూరు చేసిన ప్రజా ప్రతినిధులకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని వారు సూచించారు. రేషన్ షాప్ డీలర్ మాధవి మహేష్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీపాల్, నాయకులు ధనుంజయ్య, అనంతరాములు, యాదగిరి, కిష్టయ్య, మహేష్, రవి, నిరంజన్, శివ, యాదయ్య, నరేష్, భాస్కర్, వెంకటయ్య, లక్ష్మమ్మ, జంగయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరులో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

నవతెలంగాణ-కొత్తూరు

కొత్తూరు మున్సిపాలిటీలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ జలేజా అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 వరకు అభివృద్ధి చెందిన భారత దేశ లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందుకు వెళుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి చేరవేసి ఉపయోగించుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని తీసుకొచ్చారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాజు చారీ, బిజెపి మహబూబ్‌నగర్ పార్లమెంటు కో కన్వీనర్ అండపూరం నర్సింహగౌడ్, మండల వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, మండల వ్యవసాయ విస్తరణ అధికారి దీపిక, వైద్య- ఆరోగ్యశాఖ అధికారి రవి కుమార్, నగానీ సురేందర్, కొస్గి మల్లేష్, ప్రభాకర్ చారీ, తిమ్మాపూర్ శ్రీకాంత్, సందీప్ సింగ్, కర్రోల్ల ఆదిత్యా, బీజేపీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాజీ మంత్రి జైపాల్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలని తీర్మానం

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ మేరకు మంగళవారం ఎంపీపీ అనిత విజయ్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వైయస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ముద్దు బిడ్డ, బెస్ట్ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్‌రెడ్డి విగ్రహాన్ని ఆమనగల్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేయాలని ఎంపీ రాములుతో పాటు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో సభకు విన్నవించారు. దీనికి సమావేశంలో పాల్గొన్న ఎంపీటీసీ సభ్యులందరు ముక్తకంఠంతో ఆమోదం తెలుపుతూ విగ్రహం ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.



అంతా మీ ఇష్టమేనా..

ముఖ్యఅతిథి ఎవరో తెలియదా?





- జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రోటోకాల్ రగడ
- ఎమ్మెల్యేను ముఖ్య అతిథిగా పిలవడంపై ఆగ్రహం
- డీఈఓపై జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి మండి పాటు
- చివరకు జడ్పీ చైర్మన్‌ను ముఖ్య అతిథిగా సంబోధించిన వైనం
- అలిగిన ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

'ఎవరు ముఖ్య అతిథి? సభకు ఎవరు అధ్యక్షులు? అన్న విషయం తెలియదా., అంతా మీ ఇష్టమేనా..? ప్రభుత్వం మారితే ప్రోటోకాల్ మారుతుందా. ఇదేం పద్ధతి. అధికారులు ఇలా వ్యవహరిస్తే ఎలా? జిల్లా విద్యాధికారి ఏం చేస్తున్నారు. ఎవరు ఏంటో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నారా. ఇది సరైన కాదు.. పద్ధతి మారాలి' అంటూ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి విద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ప్రోటోకాల్ తప్పడం పట్ల మండిపడ్డారు. మరోవైపు ఫోటో కాల్ ప్రకారం వేదికపైకి పిలకపోవడాన్ని ఎంపీపీ కృపేష్ తప్పుపట్టారు. వేదికపైకి వెళ్లకుండా కిందనే కూర్చుండి పోయారు. ఈ ఘటన ఇబ్రహీంపట్నంలోని గురుకుల విద్యాపీఠలో జరుగుతున్న జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో చోటు చేసుకున్నది. అందుకు సంబంధించిన వివరాలు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనను స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించాల్సి ఉంది. విశిష్ట అతిథులుగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హాజరు కానున్నారు. అనివార్య కారణాల రీత్యా మంత్రి హాజరు కాలేదు. ముగింపు సమావేశాలకు వచ్చే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో హాజరైన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ముఖ్యఅతిథిగా సభలను ప్రారంభించాల్సి ఉంది. ఈ సభలకు జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి హాజరయ్యారు. అయితే విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కళారూపాల అనంతరం జిల్లా విద్యాధికారులు అతిథులను వేదికపై ఆహ్వానించారు. ఈ తరుణంలో ముందుగా స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ముఖ్య అతిథులుగా ప్రకటిస్తూ వేదిక పైకి ఆహ్వానించారు. ఆ తర్వాత జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గీతల అనితారెడ్డిని వేదిక మీదకు ఆహ్వానించారు. దీంతో వేదిక పైకి వెళ్లిన జడ్పీ చైర్ పర్సన్ అనితారెడ్డి విద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రోటోకాల్ ప్రకారం ఈ సభలకు ఎవరు ముఖ్యఅతిథి? ఎవరు వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించాల్సి ఉంది. నిర్వాహకులు ఏమని సంబోధిస్తున్నారు. అంతా మీ ఇష్టమేనా" అంటూ విద్యాధికారులపై మండిపడ్డారు. జిల్లా విద్యాధికారి ఎక్కడ అంటూ నిలదీశారు. వేదికపైకి పిలిచే క్రమంలో సంభోదించాల్సిన అంశాలపై కొత్తగా చెప్పాల్సిన అవసరం ఏముందని గుర్తు చేశారు. ప్రభుత్వాలు మారితే ప్రోటోకాల్ మారుతుందా అని నిలదీశారు. రంగారెడ్డి జిల్లాలో గతంలో ఇలాంటి అనేక కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేసిన అనుభవం కలిగిన జిల్లా విద్యాధికారులు ఎందుకు ప్రోటోకాల్ తప్పుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వాలు మారిన తర్వాత ఎందుకు ఇలాంటి తప్పులకు ఆస్కారం ఇస్తున్నారని ప్రశ్నించారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు కృపేష్ సైతం ప్రోటోకాల్ విషయంపై అసహనం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీపీనే కాకుండా మండల విద్యా కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న తనకు సైతం వేదిక మీదకి ఆహ్వానిస్తున్న క్రమంలో విద్యాధికారులు అవలంభించిన విధానం సరికాదని నిరసన వ్యక్తం చేశారు. వేదికపైకి వెళ్లకుండా వేదిక కిందనే ఆశీనులయ్యారు. మండల స్థాయి విద్యాధికారులు వచ్చి ఆయన సముదాయించే ప్రయత్నం చేసిన వినిపించుకోలేదు. జ్యోతి ప్రజ్వలన చేసేంత వరకు వేదిక కిందనే కూర్చున్న ఎంపీపీ కృపేష్ అనంతరం మరోసారి విద్యాధికారుల విజ్ఞప్తి మేరకు వేదికపైకి వెళ్లారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతున్న క్రమంలోనూ ప్రోటోకాల్ విషయాలను గుర్తు చేస్తూ అధికారులకు చురకలంటించారు. దాంతో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన సందర్భంగా ఫోటో కాల్ రగడ మరోసారి తెరమీదకి వచ్చింది.

మీడియా గ్యాలరీని ఆక్రమించిన కాంగ్రెస్ శ్రేణులు

జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన సందర్భంగా విద్యా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ముఖ్య అతిథులు, అతిథలతో పాటు ప్రజాప్రతినిధులకు, పాత్రికేయులకు వేరువేరు గ్యాలరీలను ఏర్పాటు చేశారు. అందుకు బోర్డులు కూడా పెట్టారు. అయితే మీడియా కోసం ఏర్పాటు చేసిన పాత్రికేయుల గ్యాలరీని కాంగ్రెస్ నాయకులు ఆక్రమించుకుని ఆసీనులయ్యారు. పాత్రికేయులు మాత్రం నిలుచునే తమ విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాత్రికేయుల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీకి మాత్రం పాత్రికేయ గ్యాలరీగా బోర్డు ఉంది. దాంతో ఒకరిద్దరు పాత్రికేయులు చేసుకొని మీడియా కోసం ఏర్పాటు చేసిన పాత్రికేయ బోర్డును తొలగించాలని తమకు కేటాయించిన సీట్లు తమకు ఇవ్వకుండా పాత్రికేయుల గ్యాలరీ అని బోర్డు పెట్టడం సరికాదని, ఆ బోర్డును తొలగించాలని పాత్రికేయులు పట్టుబట్టారు. చివరకు పాత్రికేయుల బోర్డును తొలగించారే తప్ప ఆ గ్యాలరీలో కూర్చున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను మాత్రం కదపలేకపోయారు. ఈ విషయమై డీపీఆర్ఓ దష్టికి తీసుకుపోయిన పట్టించుకోలేదు.



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ-ఆమనగల్



నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములుతో పాటు కల్వకుర్తి శాసన సభ్యులుగా ఎన్నికై మొదటిసారి ఆమనగల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, ఆకుతోటపల్లి సర్పంచ్ శ్రీపాతి రజిత శ్రీనివాస్ రెడ్డి తదితరులుతో పాటు వివిధ శాఖల అధికారులు పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పీఆర్టీయూ టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాలెండర్ ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యుత్ బకాయిలను మాఫీచేసి ఇప్పటి నుంచి ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని అండర్ డ్రయినేజీ పనులు నాణ్యతగా చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ పంచాయతీ చెన్నంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అభివృద్ధి పనులను పరిశీలించారు. రచ్చకట్ట నుంచి కృష్ణయ్య ఇంటి వరకు జిల్లా పరిషత్ నిధుల నుండి రూ,3 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ యూజీడి పనులను పరిశీలించి నాణ్యతగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో యాదయ్య, మస్క వెంకటయ్య,శేఖర్ గౌడ్, రవి ,పరంధాములు గౌడ్,జంగయ్య,లింగం తదితరులు పాల్గొన్నారు.









నవతెలంగాణ 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీడీవో శరత్ చంద్రబాబు, పంచాయతీరాజ్ ఏఈ హేమంత్, ఎంపీఓ విజయలక్ష్మి, ఎస్సై శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ జంగయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాంబాబు తదితరులు.

నవతెలంగాణ-కొత్తూరు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించాలి









- విద్యా, వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలి
- టెక్నాలజీని మంచి కోసం ఉపయోగించుకోవాలి
- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి
- అట్టహాసంగా ప్రారంభమైన వైజ్ఞానిక ప్రదర్శన
- హాజరైన ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, జేసీ ప్రతిమా సింగ్, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మెరికల వంటి వారని, వారిని ప్రోత్సహిస్తే తమను ప్రతిభను చాటుతారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి అన్నారు. నేటి విద్యార్థులు టెక్నాలజీని మంచి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఇబ్రహీంపట్నంలోని గురుకుల విద్యా పీఠ్ పాఠశాలలో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్‌తో కలిసి ప్రారంభించారు. పలు ఎగ్జిబీషన్లను తిలకించారు. అంతకు ముందు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన కళారూపకాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యా వ్యవస్థ ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులను విద్యారంగంతో పాటూ, వైజ్ఞానికంగా మెరికలుగా తీర్చి దిద్దడంతో ఉపాధ్యాయుల పాత్రకీలకంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. విద్యార్థులు కూడా అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరికల వంటి విద్యార్థులు న్నారన్నారు. వారిలో అనేక రకాల క్రీడా, వైజ్ఞానిక ప్రదర్శనలు చేసే తెలివితేటలున్నాయని చెప్పారు. వారికి టెక్నాలజీని అందిస్తే మరింత ప్రతిభను కనబర్చుతారన్నారు. టెక్నాలిజీని మంచి కోసం ఉపయోగించుకోవాలన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. పోలీసు, తల్లిదండ్రులు వీటి పట్ల అప్రమతంగా ఉండాలని సూచించారు. సైన్స్‌ఫెయిర్ విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఉన్న వనరులను కాపాడుకొని, వనరులను పెంపొందించుకోవడంలో జరగాల్సిన కృషిని విద్యార్థి దశ నుంచే ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల ఆవిష్కరణలు భవిష్యత్తుకు దోహదపడుతుతాయని అన్నారు. సైన్స్ ఆలోచనా ధోరణిని పెంచుతుందని వివరించారు.

ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో సైన్స్ పాత్రే కీలకమన్నారు. ప్రపంచం నేడు మన చేతుల్లోనే ఉందన్నారు. పిల్లల్లో సృజనాత్మకత పెంచాల్సిన అవసముందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌లు, లైబ్రరీలు లేకున్నా ఈ ప్రదర్శనకు 300 ప్రదర్శణలు రావడం అభినందనీయమన్నారు. విద్యారంగం గత ప్రభుత్వాల నిర్లక్ష్యం ఉందన్నారు. నిధుల కొరత ఏర్పడిందని చెప్పారు. ఈ పరిస్థితి మారాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత ముఖ్యమంత్రి మంత్రి రేవంత్‌రెడ్డిపై నమ్మకం ఉందని చెప్పారు. ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కోసం రానున్న నియోజకవర్గ అభివృద్ధి నిధులు పూర్తిగా ప్రభుత్వ పాఠశాలలకే కేటయించేందుకు కృషి జరగాలన్నారు. 317జీవోతో ఇతర జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులు, ఉద్యోగులను వెనక్కు తేవాలని, ఆ ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రితో కూడా చర్చించామన్నారు.

స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. పేద విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తామన్నారు. పిల్లలు ఉన్నత శిఖరాలకు వెళ్లేందుకు కంటున్న తల్లి తండ్రుల కళలను సాకారం చేస్తామని చెప్పారు. రాష్ట్రంలోనే 40శాతం విద్యార్థులు రంగారెడ్డి, హైద్రాబాద్ జిల్లాల్లో చదువుతున్నారని చెప్పారు. వారికి అనుగుణంగా వసతులు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేసీ ప్రతిమా సింగ్, ఎంపీపీ కృపేష్, జడ్పీటీసీ భూపతిగళ్ల మహిపాల్, మున్సిపల్ చైర్ పర్సన్ స్రవంతి, జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు, మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి, గురుకల విద్యాపీఠ్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రావు తదితరలున్నారు.

